# వరంగల్‌లో సిబిజి ప్లాంట్‌ను వెంటనే ఏర్పాటు చేయాలి

## ఆయిల్ ఇండియా లిమిటెడ్‌కు లేఖ రాసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**విశ్వంభర, వరంగల్:**
వరంగల్ నగరంలో సుస్థిర సేంద్రీయ వ్యర్థాల నిర్వహణ కోసం కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరుతూ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆయిల్ ఇండియా లిమిటెడ్ (నోయిడా) చైర్మన్‌కు లేఖ రాశారు. విద్యా , వాణిజ్య కార్యకలాపాల విస్తరణతో వరంగల్ నగర జనాభా వేగంగా పెరుగుతోందని, దీని ఫలితంగా గృహాలు, హోటళ్లు, హాస్ట ళ్లు, విద్యాసంస్థలు, దేవాలయాలు, వాణిజ్య సంస్థల నుంచి భారీగా సేంద్రీయ వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య లేక ద్వారా వివరించారు.. ప్రస్తుతం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రోజుకు సుమారు 400 టన్నుల మున్సిపల్ వ్యర్థాలు ఉత్పత్తి అవుతుండగా, క్లస్టరింగ్ ద్వారా ఈ పరిమాణం 650 టన్నుల వరకు చేరే అవకాశముందని తెలిపారు. ఈ వ్యర్థాలను సమర్థవంతంగా వినియోగించేందుకు వరంగల్‌లో సిబిజి ప్లాంట్ ఏర్పాటు అత్యంత అవసరమని పేర్కొన్నారు. వరంగల్ లోక్‌సభ నియోజకవర్గంలో సిబిజి ప్లాంట్ ఏర్పాటు కోసం అవసరమైన స్థలాన్ని కేటాయించడానికి సిద్ధంగా ఉన్నామని, ముందుగా సాధ్యత (ఫీజిబిలిటీ) అధ్యయనం నిర్వహించి అనంతరం ప్లాంట్ మంజూరు చేయాలని ఆయిల్ ఇండియా లిమిటెడ్‌ను వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య కోరారు. ఆయిల్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఏర్పాటు చేయనున్న 25 కంప్రెస్డ్ బయోగ్యాస్ సిబిజి ప్లాంట్లలో ఒక యూనిట్‌ను గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కూడా ఏర్పాటు చేయాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు. ఈ మేరకు ఆయిల్ ఇండియా లిమిటెడ్‌కు లేఖ రాసిన , ఇప్పటికే అస్సాం, ఒడిశా రాష్ట్రాలలో ఇలాంటి సిబిజి యూనిట్లు ఏర్పాటు చేస్తున్నారని గుర్తు చేశారు. అదే తరహాలో వరంగల్ నగరంలోని మున్సిపల్ వ్యర్థాలను వినియోగించి బయోగ్యాస్ ఉత్పత్తి చేసేలా సిబిజి ప్లాంట్‌ను ఆయిల్ ఇండియా ఏర్పాటు చేయాలని ఎంపీ తన లేఖలో పేర్కొన్నారు.వరంగల్ పరిసర ప్రాంతాల్లో కూరగాయల మార్కెట్లు, హోటళ్లు, హాస్టళ్లు, స్లాటర్ హౌసులు,గృహాల నుంచివచ్చే వేరు చేసిన సేంద్రీ య వ్యర్థాలు సిబిజి ప్లాంట్‌కు అవసరమైన ముడి పదా ర్థంగా సమృద్ధిగా లభ్యమవుతాయని తెలిపారు. దీనివల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి, ఉపాధి



అవకాశాలు కూడా పెరుగుతాయని ఎంపీ డా. కడియం కావ్య పేర్కొన్నారు. వరంగల్ ప్రజల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని సిబిజి ప్లాంట్‌కు వెంటనే అనుమతులు ఇవ్వాలని కేంద్రాన్ని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య కోరారు.

# ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలి

## అధికారులకు ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు

**విశ్వంభర, హనుమకొండ:**
మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, రిఫ్లెక్టర్ స్టడ్స్ ఏర్పాటు చేయాలి.రహదారి పక్కన స్ట్రీట్ లైటింగ్ మెరుగుదల, అవసరమైన చోట రహదారి విస్తరణ.వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వేగ నియంత్రణతో ప్రయాణించాలని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. నగర మేయర్ సుధారాణి, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, సంబంధిత శాఖల అధికారులతో కలిసి రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే నాగరాజు వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు తెలిపారు. హన్మకొండ వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ నుంచి ఉనికిచెర్ల వరకు ఉన్న రహదారిలో వరుసగా జరుగుతున్న ప్రమాదాల్లో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న నేపథ్యంలో, నేడు నగర మేయర్ గుండు సుధారాణి, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ , సంబంధిత శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే నాగరాజు రహదారిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ,రోడ్డు ఇంజనీరింగ్ లోపాల వల్ల అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. ప్రమాదాలకు కారణమైన బ్లాక్ స్పాట్‌లను గుర్తించి, శాశ్వత పరిష్కార దిశగా చర్యలు చేపడతామని చెప్పారు. పోలీసు అధికారిగా తన అనుభవాన్ని ఉపయోగించి మున్సిపల్, ఆర్ అండ్ బి, పోలీసు శాఖల అధికారులతో కలిసి సమస్యలను సమీక్షించి అవసరమైన సూచనలు చేశామని పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదాలు జరగకుండా అన్ని శాఖల సమన్వయంతో తగిన చర్యలు తీసుకుంటామని, వాహనదారులు



తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ అధికారులకు సహకరించాలని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు.రేపు జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో సమయం దొరికినప్పుడు ఖచ్చితంగా రోడ్డు ప్రమాదాల గురించి సీఎం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు శాశ్వతంగా పరిష్కార దిశగా కృషి చేస్తాను అన్నారు...ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, ఆర్ అండ్ శాఖ అధికారులు, అధికారులు నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మాంజా దారాలు విక్రయించొద్దు

**విశ్వంభర,సిద్దిపేట:**



ప్రమాదాలకు కారణమవుతున్న మాంజా దారాలను అమ్మడం నిషేధించామని, జిల్లాలో మాంజా దారాలను అమ్మే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హైమావతి శనివారంనాడొక ప్రకటనలో హెచ్చరించారు. మాంజా ధారాలు తగిలి ఆయా ప్రాంతాల్లో వాహనదారులు, పశువులు, పక్షులు ప్రమాదాలకు గురవుతున్నాయని చెప్పారు. ఆదేశాలను పాటించకుండా మాంజా దారాలను అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. అధికారులు జిల్లా వ్యాప్తంగా నిఘా పెట్టాలని సూచించారు.

## హరీశ్‌రావు పతనం ప్రారంభం

**విశ్వంభర,సిద్దిపేట:**



ఎమ్మెల్యే హరీశ్‌రావు పతనం ప్రారంభమైందని రాబోయే రోజుల్లో ఏ ఎన్నికొచ్చిన సిద్దిపేటలో ఎగరబోయేది కాంగ్రెస్ జెండానే అని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం నాంచారుపల్లి గ్రామ సర్పంచ్ పురమాండ్ల నరసింహారెడ్డి, రాజగోపాల్‌పేట సర్పంచ్ చేర్యాల వాణి కృష్ణలు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సిద్దిపేట నియోజకవర్గంలో బెదిరింపు రాజకీయాలు ఎక్కువయ్యాయని, దౌర్జన్యంగా, గెలిచిన సర్పంచ్ అభ్యర్థులను హరీశ్‌రావు బీఆర్‌ఎస్‌లోకి లాక్కుంటున్నారని మండిపడ్డారు. అయినప్పటికీ పలువురు సర్పంచులు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు తెలిపారు. రాబోయే రోజుల్లో వచ్చే ఎంపీటీసీ, జడ్పీటీసీ, మునిసిపల్ ఎన్నికల్లో సత్తా చాటుతామని, హరీశ్‌రావు పతనాన్ని ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి, కొత్త మహిపాల్ రెడ్డి, ఎర్ర మహేందర్, అంబటి మహేష్ గౌడ్, బాలరాజు కృష్ణమూర్తి,కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## వీధి కుక్కలను నియంత్రించాలి

**విశ్వంభర,సిద్దిపేట**




%వీధి కుక్కల నియంత్రణ, వాటి షెల్టర్ హోమ్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హైమావతి అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పోలీస్, గ్రామ పంచాయతీ, మున్సిపల్, వైద్యారోగ్య, విద్య, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ అధికారులతో కుక్క ల నియంత్రణపై శనివారం జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మా ట్లాడుతూ సుప్రీంకోర్టు గైడ్ లైన్స్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో కుక్కల నియంత్రణకు ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ముందస్తుగా మున్సిపల్, గ్రామ పంచాయతీ ప్రాంతాల్లోని బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, ప్రభుత్వ, ప్రైవేట్, విద్యాసంస్థలు, రహదారుల వెంట గల కుక్కల వివరాలను సేకరించాలన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీలలో ప్రతీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున గ్రామీణ ప్రాంతాల్లో కుక్కల షెల్టర్ హోమ్‌ను నిర్మించి ఆయా ప్రాంతాల్లో కుక్కలను షెల్టర్ హోమ్‌కు తరలించాలని చెప్పారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించి షెల్టర్ హోమ్‌లోనే వాటిని ఉంచాలన్నారు. కుక్క కాట్ల నుంచి ప్రజలను రక్షించడానికి వీలవుతుందని వెంటనే కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి కొండల్ రెడ్డి, అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, డీపీవో రవీందర్, డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ ధనరాజ్, జిల్లా రవాణా అధికారి లక్ష్మణ్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి వెంకట నర్సయ్య, మున్సిపల్ కమిషనర్లు, నేషనల్ హైవే, ఆర్అండ్‌బీ, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి నా లక్ష్యం

**విశ్వంభర, నిజామాబాద్:**



నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి మండలం రాంపూర్ గ్రామ సర్పంచ్ రమ్య మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి తన లక్ష్యం యువత జిల్లా వ్యాప్తంగా యువత ముందుకు రావడం ప్రజలు హర్షిస్తున్నారు రాంపూర్ గ్రామంలో అత్యధిక నిధులు తీసుకొచ్చి డెవలప్మెంట్లో నెంబర్ వన్ గ్రామాన్ని తీర్చేయడానికి కృషి చేస్తానని ఆమె అన్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ప్రభుత్వ పథకాలు ప్రతి కడపకు చేరే విధంగా తీసుకెళ్తానని పేదలకు ముందుండి ప్రజాసేవ చేస్తామని అన్నారు. ప్రభుత్వం సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికి చేరేలా కృషి చేస్తానని పాలకవర్గం వార్డు సభ్యులు సహాయ సహకారాలు అందిస్తూ. గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లడమే తన లక్ష్యంగా ఆమె అన్నారు. పంచాయతీ పాలనలో రాంపూర్ గ్రామపంచాయతీ ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిందిగా ఆమె కోరారు. వీధి దీపాలు డ్రైనేజీలు త్రాగునీటి సమస్య తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎస్సీ వాడలో సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ప్రజా పాలన ప్రతి సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు ఎవరైనా సమస్యలు ఉంటే వెంటనే గ్రామపంచాయతీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంటే అట్టి దరఖాస్తులను పరిశీలించి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తామని అన్నారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి సహాయ సహకారాలతో రాంపూర్ గ్రామాన్ని అభివృద్ధి బాటలో నిలిపేందుకు కృషి చేస్తానన్నారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి రాంపూర్ గ్రామస్తుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## దైవచింతనతోనే మానసిక ప్రశాంతత సాధ్యం

**విశ్వంభర ,హనుమకొండ:**



దైవచింతనతోనే మనిషికి ముక్తి లభించి మానసిక ప్రశాంతత సాధ్యమవుతుందని కేంద్ర ఖాది, చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం అన్నారు.వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామం ఆకేరు ఒడ్డునగల శ్రీ అయ్యప్ప స్వామి వారి దేవాలయంలోకేంద్ర ఖాది, చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం- సంగీత దంపతుల ఆధ్వర్యంలో హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం కన్నుల పండువగాజరిగింది.స్వామియేశరణం అయ్యప్ప...శరణం శరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామ స్మరణ, శరణు ఘోషతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. స్వామివారి పడిపూజ కార్యక్రమంలో అయ్యప్ప దీక్షకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రఘునందన్ గురుస్వామి, కృపాకర్ రాజు గురు స్వామి ల అయ్యప్ప భజన మండలి ఆధ్వర్యంలో ఈగ మల్లేశం కుటుంబ సభ్యులు అయ్యప్ప స్వామి వారి ప్రతిమకు పంచామృతాలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి భజన కీర్తనలు, ఆటపాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.అయ్యప్ప స్వామి జయ జయ నాదాల నడుమ ఆలయ ప్రాంగణం సందడిగా మారింది.అనంతరం ఈగ మల్లేశం వారి తనయుడు స్వాములతో కలిసి పేటతుల్లి ఆడారు.ఈ సందర్భంగా గురు స్వాములు, పడిపూజ కార్యక్రమానికి సహకరించిన స్వాములను సన్మానించారు.అనంతరం నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం

**విశ్వంభర, మహబూబాబాద్:**




మహబూబాబాద్ మండలం ముడుపుగల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బాల్యవివాహాల పై అవగాహన సదస్సు నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అసిస్టెంట్ లీగల్ ఎ యిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి . రాజకృష? పాల్గొన్నారు . ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి వీ రాజకిష మీడియాతో మాట్లాడుతూ దేశ మాంతటా నిర్వహిస్తున్నటువంటి బాల్ వివాహ్ ముక్త్ భారత్ 100 రోజుల విస్తృత ప్రచార బాల్య వివాహాల దుష్పరిణామాలు , బాల్య వివాహాల నిషేధ చట్టం 2006 ప్రకారం అమ్మాయికి 18 ఏళ్లు, అబ్బాయికి 21 ఏళ్లలోపు వారికి వివాహం చేయడం నేరమని వివరించారు . అంతేగాకుండా బాల్య వివాహం జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1098కు సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం బాల కార్మికుల నిర్మూలన మరియు నిషేధ చట్టం, %ూజూూ% చట్టాల గురించి వివరించారు. ఇతర న్యాయ పరమైన సలహాలు, సహాయం కొరకు నల్సా టోల్‌ఫ్రీ నంబర్ 15100, ఫిర్యాదులు చేయవచ్చని సూచించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ బాల్య వివాహాలు, అక్రమ రవాణా ఫోక్సో తదితరాలపై రూపొందించిన లఘు చిత్రాలను ప్రదర్శించారు. కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల రికార్డుల తనిఖీ

**విశ్వంభర, రామన్నపేట:**




యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల వ్యాప్తంగా ఉన్న ఎరువుల షాపులను పరిశీలించి, వారు మెయింటెనెన్స్ చేస్తున్న రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసినారు. ప్రస్తుతం చలి తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా రైతులు నారుమడి పెంచేటప్పుడు చాలా జాగ్రత్తలు తీసుకోవాలని, రామన్నపేటమండలంలో కొన్ని ప్రాంతాల్లో మూసి నీరు ఉండడం వలన మరికొన్ని ప్రాంతాల్లో బోరుబావి వాటర్ ఉండడం వలన, ప్రస్తుతం ఉన్న చలి తీవ్రత ఎక్కువగా ఉండటం వలన, వరినారుకు సూక్ష్మ పోషకాలు అందక ఎదుగుదల లోపం వస్తుంది అని రైతులు స్థానికంగా ఉన్న వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకువచ్చి వారి పంట పొలంలో చిలేటేడ్ జింక్ వాడాలని దానితోపాటు 19-19-19 లేదా 13-0-45 సూక్ష్మ పోషకాలు ఒక లీటర్ నీటిలో ఐదు గ్రాములు చిలేటేడ్ జింక్ ఒక లీటర్ నీటిలో ఒకటి పాయింట్ ఐదు గ్రాములు చొప్పున నారుమడికి స్ప్రే చేయాలని, సూక్ష్మ పోషకాలు అందించడం ద్వారా నారరుమడికి రోగాలు చీడపురుగుల బాధ లేకుండా ఉంటుందని, నారుమడి మంచి గ్రోత్ వస్తుంది అని ప్రస్తుతం ఉన్న చలి కారణంగా రైతులు వరి నారు పట్ల చాలా జాగ్రత్తలు వరి పొలాల్లో జింకు లోపం రాకుండా రైతులు చూసుకోవాలని తెలిపినారు.

## ఇషా మెడి కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం

**విశ్వంభర, హైదరాబాద్:**



మారుతున్న మనుషుల జీవన శైలి, వాతావరణంలో చోటుచేసుకుంటున్న అనేక మార్పులతో కొత్త ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయ ని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. శనివారం ముసరాంబాగ్ డివిజన్ లో ఇషా మెడి కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రారంభించారు. మన ఆరోగ్య పరిరక్షణకు...మనమే వైద్యులమని, ఆరోగ్య సూత్రాలను పాటిస్తూ ... ఆరోగ్యవం తంగా ఉండేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. వైద్య వృత్తి ఎంతో పవిత్రమైందని, , ఇక్కడికి వచ్చే రోగులు సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి వెళ్లే విధంగా ఈషా మెడి కేర్ హాస్పిటల్ యాజమాన్యం మెరుగైన వైద్య చికిత్సను అందించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ చైర్మన్ పూర్ణచంద్రరావు, డైరెక్టర్ అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## చైనా మాంజా విక్రయిస్తే చర్యలు

**విశ్వంభర,సిద్దిపేట:**



ప్రమాదకరమైన చైనా మాంజాలను విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రూరల్ ఎస్ఐ రాజేశ్ హెచ్చరించారు. రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి నారాయణరావుపేట, రాఘవాపూర్, పుల్లూరు గ్రామాల్లోని కిరాణా షాపులను తమ సిబ్బందితో కలిసి శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాజేశ్ మాట్లాడుతూ చైనా మాంజా దారాలు పక్షులు, వాహనదారుల ప్రమాదాలకు కారణమవుతున్నాయని చెప్పారు. పతంగుల కోసం మాంజా దారాలు వాడకుండా తల్లిదండ్రులు తమ పిల్లలకు అవగాహన కల్పించాలని కోరారు. కోరి ప్రాణాల మీదికి తేచ్చుకోవద్దని సూచించారు.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన లక్పతి నాయక్



**విశ్వంభర,కడ్తాల్:** మండల పరిధిలోని గనుగుమర్ల తండా గ్రామంలో ప్రజాప్రభుత్వం ఇచ్చిన ఇంద్రమ్మ ఇండ్ల నిర్మాణాలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి,ఉప సర్పంచ్ జర్పుల లక్పతి నాయక్ సందర్శించారు ఈ సందర్భంగా గ్రామం లో ఉన్న ప్రజల సమస్యలను తెలుసుకున్నారు.అనతరం ఉప సర్పంచ్ లక్పతి నాయక్ మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఎంపీ మల్లు రవి,ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,మాజీ ఎమ్మెల్యే సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు వంశీ చంద్ రెడ్డి నేతృత్వంలో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ఇందిరమ్మ ఇల్లు వచ్చినవారు త్వరగా నిర్మాణం పూర్తి చేయాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ రఘు,పాండు నాయక్,లబ్ధిదారులు పాల్గొన్నారు.